# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 12 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 5 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా సైనికపురి పులే క్రాస్ రోడ్ లో నివాళు లర్పించిన ఎంపీ ఈటల ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు గొరిగే మల్లేష్ కురుమ సీనియర్ నాయకులు కొండ్ర హనుమంత్ కురుమ, బర్ల కృష్ణ కురుమ గొరిగే ఐలేష్ బోడెల్లి రాజు మణిదీప్ తదితరులు .





గోదావరి-బనకచర్లపై కేంద్రానికి

## తెలంగాణ ఫిర్యాదు

2

### తప్పులు చేసిన వారికి పట్ల నేను....

# చండ శాసనుడిని

### సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేసే వారికి అదే చివరి రోజు

- వైసీపీ హయాంలో స్వేచ్ఛగా తిరిగే అవకాశమే లేదు
- ఏపీ ఖజానాలో డబ్బులు లేవని తేల్చి చెప్పిన బాబు
- బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదే
- అన్నదాతలకు మే నుంచి రూ.20 వేల సాయం
- అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం
- ఏలూరు జిల్లా వడ్లమానులో బీసీ వర్గాలతో చంద్రబాబు




**ఏలూరు ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరిరోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటానని, వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదే అని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీకి మొదట్నుంచీ వెన్నెముక బీసీ వర్గాలే అని చెప్పారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామని, మోదీ, పవన్, తాను కలిసి వెనుకబడినవర్గాల అభ్యున్నతికి పని చేస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కార్పొరేషన్లు పెట్టి మరీ బీసీ కులాలకు మేలు చేస్తున్నామని, ఎన్టీఆర్ హయాంలో బీసీలకు గురుకుల పాఠశాలలు వచ్చాయని గుర్తు చేశారు. మత్స్యకార కుటుంబాలకు 9 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని, విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షలు సాయం చేస్తున్నామని అన్నారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసే వారికి అండగా ఉన్నామని తెలిపారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, బ్యాచ్‌కు 500 చొప్పున కోచింగ్ ఇస్తామని వెల్లడించారు. ఆదరణ-3 కింద ..మిగతా 2లో



### మెట్రో విస్తరణ.. ఆర్ఆర్ఆర్ రహదారులపై

# రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో సేవలను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ ఖాన్ పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరం అయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలి : హెచ్ఎండీఏ, ఎఫ్ ఎస్‌డీఏ (ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ)లు సంయుక్తంగా ఈ రూట్ మెట్రో విస్తరణ బాధ్యత తీసుకోవాలని సీఎం అన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి ..మిగతా 2లో

### గచ్చిబౌలి భూములకు..

# పదివేల కోట్ల బ్యాంకు రుణం



### గచ్చిబౌలి భూ కుంభకోణం సూత్రధారి, పాత్రధారి రేవంత్ రెడ్డినే : కేటీఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15- 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3డీ మంత్రతో ..మిగతా 2లో

# కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు

- పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం
- ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కేసీఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్ ఏప్రిల్11(నిఘా న్యూస్):** ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ..మిగతా 2లో

### వారం లోగా బీఆర్ఎస్ సభపై

# నిర్ణయం తీసుకోండి

### వరంగల్ బీఆర్ఎస్ సభపై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్ ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** హనుమకొండలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు జీపీ తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ ..మిగతా 2లో



# ఈ నెల 14న భూ భారతి ప్రారంభం

### ధరణి పేరుతో గత ప్రభుత్వం కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టింది

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మణుగూరు ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మణుగూరులోని పినపాక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, ..మిగతా 2లో

### వైభవంగా ఒంటిమిట్ట

# కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు



2

### ఐమాక్స్ సమీపంలో

# పూలే విగ్రహం

### స్థలాన్ని పరిశీలించిన సీఎం తదితరులు



2

### టీటీడీ గోశాలలో...

# 100 ఆవుల దుర్మరణం

### రుజువు చేయాలని భూమనకు భాను సవాల్



2



## వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

**కడప ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు-చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు.



## కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా, దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా. అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.

## టీటీడీ గోశాలలో... 100 ఆవుల దుర్మరణం

### రుజువు చేయాలని భూమనకు భాను సవాల్

**తిరుపతి ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయంటూ టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టిటిడి పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధపు ఆరోపణలు చేయడం కాదని, గోసాల పరిశీలనకు రావాలని కరుణాకర్ రెడ్డికి భానుప్రకాష్ ఛాలెంజ్ విసిరారు. శ్రీవారిని కించపరిచే విధంగా వ్యవహారాలు నడిపిన చరిత్ర కరణాకర్ రెడ్డిది అంటూ మండిపడ్డారు. ఆయన వస్తే అన్ని రికార్డులను చూపిస్తామన్నారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎలాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడటం కరుణాకర్ రెడ్డికి తగదన్నారు. లీగల్‌గా చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని హెచ్చరించారు. శ్రీవారి ప్రసాదాలకు వాడిన పదార్థాలు కూడా నాణ్యమైనవి కాదని ఇప్పటికే నివేదికలు ఉన్నాయన్నారు. 'నేను ఉంటా, అధికారులు ఉంటారు. టిటిడి గోశాలను కరుణాకర్ రెడ్డి పరిశీలన చేయవచ్చని సవాల్ చేశారు. అనారోగ్యంతో చనిపోయిన గోవుల వివరాలను టిటిడి రికార్డులను నిర్వహిస్తోందన్నారు. కరుణాకర్ రెడ్డి హయాంలో టిటిడిలో పెద్దఎత్తున నిధులను దారి మళ్లించిన ఘనత ఆయనదే అంటూ భాను ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని భూమన తెలిపారు. ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా పట్టించుకోకుండా ఉన్నారని విమర్శించారు. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉందన్నారు. వందకు పైగా ఆవులు చనిపోయాయని, ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారని ఆరోపించారు. ఈ ఆరోపణలను భాను తీవ్రంగా ఖండించారు. రాజకీయం కోసం ఇలాంటి ఆరోపణలు తగవన్నారు.

## గోదావరి-బనకచర్లపై... కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

**హైదరాబాద్ ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** గోదావరి-బనకచర్లపై ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ కార్యాలయం లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని కోరింది. ఈ నెల 7న జరిగిన సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించామని పేర్కొంది. గోదావరి-బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారు. కానీ మరుసటి రోజే ఏపీ జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆలస్యం చేయకుండా తక్షణమే ఏపీని నిలువరించాలని లేఖలో పేర్కొంది.

## తప్పులు చేసిన వారికి పట్ల నేను....

# చండ శాసనుడిని

మొదటి పేజీ తరువాయి...

ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్న చంద్రబాబు, నేతన్నలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50 వేలు ఇస్తామని, ఎస్సీలకు ఇంటిపై ఏర్పాటుకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఇస్తున్నామన్నారు. నూజివీడు నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని పార్థసారథిని కోరుతున్నానని అన్నారు. అప్పులు చేసి అవినీతి చేస్తే ఆ సమాజానికి మనుగడ ఉండదని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఉందని, ఖజానాలో డబ్బు లేదని తెలిపారు. తాను చేసిన పనులు చరిత్రలో ఎప్పటికీ ఉండిపోతాయన్న చంద్రబాబు, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని చెప్పారు. రూ.64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి రూ.10 వేలు, రూ.15 వేలు ఇస్తున్నామని వెల్లడించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడ్డారంటే డ్వాక్రా సంఘాలే కారణమని, త్వరలో తల్లికి వందనం కింద ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రమంగా జనాభా తగ్గిపోతోందని, ప్రతి కుటుంబానికీ పిల్లలే ఆస్తి అనేదాన్ని దంపతులు గుర్తించాలన్నారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ వచ్చాకే వెనకబడిన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఉద్యోగాల్లో 33, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని, జిల్లాల వారీగా బీసీ భవన్లకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత వెనకబడిన వర్గాల సంక్షేమమే అని చెప్పారు. ఈ ఏడాది లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని, రైతులకు అండగా ఉంటామని, వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని అన్నారు. మే నెల నుంచి రైతులకు విడతలవారీగా రూ.20 వేలు ఇస్తామని వెల్లడించారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో భాగంగా వడ్లమానులో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు చేరుకుని, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు.





## మెట్రో విస్తరణ.. ఆర్‌ఆర్‌ఆర్ రహదారులపై రేవంత్‌రెడ్డి సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సమీక్ష**

రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్‌ఏఐ) పంపించాలని సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరా తీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి భూములకు.. పదివేల కోట్ల బ్యాంకు రుణం

మొదటి పేజీ తరువాయి...



రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకున్న తెలంగాణ రైతన్న కడుపు మీద కొట్టారు. ప్రజల దృష్టి మరల్చి, భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెర పోయి చూసింది. అక్కడ పర్యావరణ విధ్వంసం, మూగజీవుల ప్రాణాలు మాత్రమే తీయలేదు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. దొంగ చేతికి నేను ఇప్పుడే తాళాలు ఎందుకని ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పడం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఈ దేశంలో సామాన్యుడు బ్యాంకు లోన్ తీసుకోవాలంటే 100 డాక్యుమెంట్స్‌ని వెరిఫై చేసి 100 కొర్రీలు పెట్టి లోన్ ఇస్తారు. అదే ఒక సంపన్నుడు అధికారపక్షంతో అనుబంధం ఉన్నవాడు లోన్ అడిగితే నిమిషాల్లోనే మంజూరు చేస్తారు. కనీసం భూమి ఉందో లేదో కూడా చెక్ చేయరు ఇక్కడ అదే జరిగింది. ఐసిఐసిఐ, దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు, భూ యాజమాన్య హక్కును పరిశీలించకుండానే ఆ భూమి ఎవరిదో తెలుసుకోకుండానే పదివేల కోట్లు లోన్ ఇవ్వడం ఆశ్చర్యం. ఈ భూ కుంభకోణం కర్త కర్మ క్రియ సూత్రధారి పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే. ఇన్ని క్లూస్ ఇచ్చాక జర్నలిస్టులు ఇన్వెస్టిగేషన్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.

## ఈ నెల 14న భూ భారతి ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...



రాష్ట్రంలోనీ మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఆయన అన్నారు. ప్రభుత్వంపై ఎంతమంది, ఎన్ని శక్తులు, కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ధరణి ప్రవేశ పెట్టి కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. ధరణి మూడేళ్ల పాటు అమల్లో ఉన్న రూల్స్ ను రూపొందించలేదని.... కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన భూభారతి చట్టానికి చట్టం రూపొందించిన అనతి కాలంలోనే రూల్స్ ను రూపొందించమని తెలిపారు. దీని ద్వారా చిన్న సమస్య కూడా క్షణాల్లో ప్రకారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వారం లోగా బీఆర్ఎస్ సభపై నిర్ణయం తీసుకోండి

మొదటి పేజీ తరువాయి...

కోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

# ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం

### స్థలాన్ని పరిశీలించిన సీఎం తదితరులు

**హైదరాబాద్ ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.






బెంగుళూరులోని బసవేశ్వర నగర్ నందు శాన్ బాగ్ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆంధ్రప్రదేశ్ రాజంపేట కు చెందిన భాగ్యలక్ష్మి కి 4 యూనిట్స్ బ్లడ్ కావాలని తెలియజేయగా చిట్వేల్ మానవత సేవా సంస్థ వాట్సాప్ లో అలాగే పలు గ్రూపుల్లో పోస్ట్ చేయగా స్పందించిన చిట్వేలి హైస్కూల్లో ఒకేషనల్ ప్రభుత్వ ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న దొడ్లవాగు శ్రీను ఆయన తనయుడు బెంగళూరులో ఉన్న సిద్ధార్థ్ కు గ్రూప్ లో పెట్టిన మెసేజ్ పంపించి వెంటనే వారికి బ్లడ్ డొనేట్ చేయాలని తెలియజేశారు. ఆయన స్పందించి 32వ సారి శుక్రవారం లయన్స్ బ్లడ్ బ్యాంక్ వారికి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

*–చిట్వేలి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):*

## పెదపూడిలో ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు



**పెదపూడి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కేతా తులసి, మండల అభివృద్ధి అధికారి కె. నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారని ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను సంస్థను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే విధంగా అన్ని మతాలు, కులాల ప్రజలను ఈ సంఘంలో చేర్చుకొని కుల వ్యవస్థ నిర్మూలనకు నడుంబిగించారని, ఆ రోజుల్లోనే మహిళలకు అక్షరాస్యత కలగజేయాలని ఉద్యమం చేపట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం.ఎస్.ఎన్.రెడ్డి ఏవో శ్రీనివాస రావు మండల సిబ్బంది, సర్పంచులు, మండల విద్యాశాఖ అధికారి, సిబ్బంది కలిసి ఘనంగా పూలే జయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపూడి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాదీపం జ్యోతిబా పూలే




**బిక్కవోలు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం వైకాపా నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రంగాపురం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు, బిక్కవోలు మండలం ఉపాధ్యక్షులు బుద్ధ కన్నారావు హాజరయ్యారు. ముందుగా బిక్కవోలు కెనాల్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రం మాట్లాడుతూ పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, రచయిత, పేద కార్మికులు మహిళలకు సమానత్వం కోసం పోరాడిన మహెూన్నతమైన వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కంటేశ్వర స్వామి దర్శనంలో రఘు రామకృష్ణం రాజు

### ఏపీ డిప్యూటీ స్పీకర్ కు ఘనంగా స్వాగతం పలికిన కోలా ఆనంద్ తదితరులు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు శుక్రవారం కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరా స్వామి వారి దర్శనం కోసం ముక్కంటి ఆలయానికి చేరుకున్నారు. ఆలయానికి చేరుకున్న రఘు రామకృష్ణం రాజు కీ ఆలయ ఈవో, కోలా ఆనంద్, చెంచయ్య నాయుడు స్వాగతం పలికారు. మంత్రి తన కుటుంబ సభ్యులతో రాహువు కేతువు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు వేదపండితులు ఘనంగా ఆశీర్వాదం చేసి దేవస్థాన శేష వస్త్రంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి కోలా ఆనంద్ దేవస్థాన శేష వస్త్రంతో సన్మానించి గజపూలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, వినోద్ బాలాజీ, కుమార్, గిరిధర్ సాయి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మబంధువు పూలే

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా దగ్గర జ్యోతిరావు పూలే 119 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం మహిళలకు చదువు పేదలకు చదువు కోసం ఉండాలని పడ్డ తపన పడ్డ భార్య సావిత్రిబాయికి చదువు చెప్పించి దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల కోసం విద్యార్థుల కోసం బడులు పాఠశాలలు ఏర్పాటు చేశారు మహాత్మ జ్యోతిరావు పూలే పోరాడారని అనిగుర్తు చేశారు. ప్రజలను పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలైన సతీ సహగమనం వరకట్నం వేధింపులు బాల్య వివాహాలు వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ప్లేగు వ్యాధి సోకిన బాలబాలికల కోసం అనేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి అనాథలకు ఆత్మబంధువుగా నిలిచాడని అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా అణగారిన వర్గాల కు విద్య అందాలని విద్యాదారని ఆర్థిక అసమానతలు అంతం అవుతాయని పోరాటాలు చేశారని అన్నారు జ్యోతిరావు పూలే నిమ్న జాతి కులాల అభివృద్ధికి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు పులే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహ దాత, బంద్రు భాస్కర్, వారి సతీమణి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి ఆలేరు ఎమ్మార్వో అంజిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోనరోజు వెంకటేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నీలం వెంకటస్వామి మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ఎమ్మెస్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపాని శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూరు ఎం మండలం మాజీ జెడ్పిటిసి కోడిత్యాల, నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంతి గౌడ్ బీజని భాస్కర్ ఆలేరు కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల దశరథ, శ్రీకాంత్ కర్రె అజయ్ కుమార్ జూకంటి సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆలకుంట్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వర్గాల విప్లవ జ్యోతి జ్యోతిబా పూలే

### బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** బహుజన వర్గాలకు విద్యను అందించి సామాజిక చేత్తన్యంతో అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం చేసిన బడుగుల విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతి బా పూలే అని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కొనియాడారు. శుక్రవారం మహాత్మ జ్యోతి బా పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని బికెఎంయు ఆధ్వర్యంలో కోతిరాంపూర్ లోని జ్యోతి బా పూలె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడని, స్త్రీలు చదువు కోవాల్సిందే అని పట్టుబట్టి వారి కోసం ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని,బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు అని అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 135 ఏళ్లయినా బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం, చెసిన త్యాగం నేటి తరం స్ఫూర్తిని పొందుతున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలనీ స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడని అగ్రవర్ణాల నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ ఆ రోజుల్లో చదువు కునేందుకు పరిస్థితులు సహకరించకున్నా అన్నీ తట్టుకుని అందరి కోసం జీవితం అంకితం చేశారు.పూలే దంపతులు జీవితాన్ని పూర్తిగా బడుగుల అభ్యున్నతికి అంకితం చేశారని సృజన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూన రవీందర్, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధితోనే సమాజం పురోగతి

### శతాబ్దం క్రితమే గుర్తించిన జ్యోతిబా పూలే
### బిక్కవోలులో ఘనంగా నేతల నివాళులు



**బిక్కవోలు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు తేతలి సుమ ఎంపీడీవో వి.శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించేవారని పూలే అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారని. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారని విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్.ఎ.ఇ. కె.సాయి కుమార్, సీనియర్ సహాయకులు కె.మంగరాజు, జూనియర్ సహాయకులు ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, టైపిస్టు పప్పు శ్రీను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యను ఆయుధంగా మలచిన సామాజిక ఉద్యమ నేత పూలే

- మతోన్మాదం రెచ్చగొట్టే బిజెపి యత్నాలను తిప్పి కొట్టడమే పూలేకు ఘనమైన నివాళి
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**ఖమ్మం, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** అణగారిన వర్గాల కోసం విద్యను ఆయుధంగా మలచిన సామాజిక ఉద్యమ నేత పూలే అని, దోపిడీ రహిత సమాజం కోసం జీవితాంతం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శుక్రవారం పార్టీ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పార్టీ జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మనువాదం, సామాజిక దురాచారాలకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా సంస్కరణ ఉద్యమానికి పూలే శ్రీకారం చుట్టారని, స్త్రీ అభివృద్ధి సమాజ అభివృద్ధిగా భావించి స్త్రీ విద్య ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మహిళల విద్య కోసం 1948లో పాఠశాల స్థాపించి తన ఇంటి నుండి సావిత్రిబాయి పూలేను పాఠశాలకు పంపించారని అన్నారు. సత్యశోధన సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారని, వితంతువు వివాహాలు ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్తగా పూలే అన్నారు. ఆనాడే పూలే ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి కార్మికుల హక్కుల కోసం, 12 గంటల పని కోసం, ఆదివారం సెలవు దినం ప్రకటించాలని ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళలను వంటింటికి పరిమితం చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. మతోన్మాదం రెచ్చగొట్టే బిజెపి ప్రయత్నాలను తిప్పి కొట్టడమే పూలేకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, నాయకులు హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, సంక్రాంతి పురుషోత్తమరావు, ఓర్పు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటి, కొత్త సీతారామయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో నడుద్దాం

### ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు
### బిసి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి శీలం స్వామి



**ముస్తాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** కుల రహిత సమాజం కోసం వివక్ష లేకుండా,సబ్బండ వర్గాలు అభివృద్ధి జ్యోతిరావు పూలే ఆశయమని వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, సామాజిక న్యాయం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా ఫూలే కార్యాచరణ మహెూన్నతమైనదని కొనియాడారు. కుల,లింగ వివక్షకు తావు లేకుండా, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని, వారి ఆలోచనా విధానమే స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, పిట్ల రాంగోల్, కంచం నర్సింలు, జాల భిక్షపతి, భిక్షపతి, యండి. జహంగీర్, విశ్వనాథం అనిల్, కోడె శ్రీనివాస్, కోల శ్రీకాంత్, సురోజుల నరేంద్ర చారి మల్లెపూల సాయికృష్ణ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



**ఇల్లందు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** అయిత ఫంక్షన్ హాల్ లో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు అధికారులు వారి కుటుంబ సభ్యులకు కంటి పరీక్షలను మాక్స్ విజన్ ఖమ్మం డాక్టర్ శరత్, నరేందర్ ఆధ్వర్యంలో 80 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఎవరికైతే కంటి సమస్యలు ఉన్నాయో వారిని గుర్తించి, ప్రథమ చికిత్స పరీక్షలు చేయించి మేజర్ ప్రాబ్లం ఉన్న వారికి ఖమ్మంలో ఉన్న.శరత్ మాక్స్ విజన్ డాక్టర్ ఆధ్వర్యంలో వారికి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, గుండాల సిఐ, టేకులపల్లి సిఐ, సబ్ డివిజన్ ఎస్సైలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీరేశం గుప్తాకు ఆర్యవైశ్యుల సన్మానం



**ఆలేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** సర్వేజనా సుఖినోభవంతు జాతీయ సమస్త సేవా రత్న ఉగాది పురస్కారం రెండు అవార్డులు పొందిన సందర్భంగా వాసవి సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వీరేశం గుప్తాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిలర్ మెంబర్ ఆలేరు వాసవి పర్పస్ సంఘం ఉత్తమ ఐడియా అవార్డు గ్రహీత సముద్రాల శ్రీనివాస్ గుప్త ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం గుప్తా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చల్లేటి ప్రకాష్ గుప్తా గంప కృష్ణ గద్దె అంజయ్య ఆర్యవైశ్య సంఘం పట్టణ నాయకులు సముద్రాల రవి ఐద వెంకటేష్, కస్తూరి వెంకటేష్ తోట ప్రశాంత్ బెల్దే కాశి బెల్దే సంతోష్ సముద్రాల శ్రీను మురారి శెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ లో వైభవంగా సీతా రాముల కళ్యాణం




**ముస్తాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం హనుమాన్ మాలదారులు భక్తుల మధ్య ఘనంగా జరిగింది. శ్రీరామ చంద్ర మూర్తి గొప్పతనాన్ని వేద పండితులు వివరించారు. సీతారాముల కల్యాణ వేడుకలను మహిళలు భక్తులు గ్రామస్తులు కనులరా తిలకించి అక్షింతలు వేశారు.ఈ సందర్భంగా బాలరాముడే కనుల ముందు ప్రత్యక్షమైనట్లుగా చిరంజీవి శ్రీష్ణవ్ బాలరాముని వేషాధారణతో అక్కడికి వచ్చిన అతన్ని చూసి భక్తులు ఆశ్చర్యానికి లోయ్యారు. ప్రజలు సిరి సంపదలతో ఆరోగ్యంగా జీవించాలని ఆ రాముల వారి ఆశీస్సులు మనపై ఉండాలని ఆలయ పూజారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూసల వీధిలో పూలే జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని పూసల వీధిలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కార్యాలయం నందు జయంతి వేడుకలు పట్టణ బీసీనాయకులుమాట్లాడుతూబడుగుబలహీన బీసీల అభ్యున్నతికి పాటుపడిన మహానుభావుడని వారి సతీమణి సావిత్రిబాయి పూలే వారు కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో ముందున్నారని తద్వారా బీసీలందరూ విద్యావంతులై వ్యాపార రంగంలో గానీ రాజకీయ రంగంలో గానీ అభివృద్ధి చెందారని వివరించారు. వారిని ఆదర్శంగా తీసుకుని స్వర్గీయ నందమూరి తారకరామారావుబీసీలకు తెలుగుదేశం పార్టీ నందు సముచిత స్థానం కల్పించాడని తద్వారా వాళ్లు స్థానిక సంస్థల్లో గాని వ్యాపార రంగంలో గానీ రాజకీయాలలో గాని అభివృద్ధి చెందారని వారి బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు తెలుగుదేశం పార్టీ నందు కీలక పదవులు ఇచ్చారని తెలుగుదేశం ఎప్పుడు బీసీలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పట్టణ నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్ మాజీ కౌన్సిలర్ వినయ్ రెడ్డి వారి గురువారెడ్డి, మినరల్ రవి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త పూలే

### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బాలరామకృష్ణ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కోరుకొండ మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించారు .అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని, సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమనిపూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## పలమనేరులో పూలే జయంతి వేడుకలు



**పలమనేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా పూలే 199వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలమనేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పట్టణ బీసీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం పూలేను స్మరించుకొని ఆయన సేవలను కొనియాడారు. అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు. అలాంటి మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్వీ బాలాజీ,కిషోర్ గౌడ్, కుట్టి, గిరిబాబు, నాగరాజు, సుబ్రహ్మణ్యం శెట్టి, శ్రీనివాసులు, హరి, చెంగప్ప, లోకేష్ ఆచారి, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



**వరంగల్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు, వరంగల్ జిల్లా కేంద్రంలోని కరీంబాద్ లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించిన అనంతరం అధ్యక్షులు బస్కే నాగరాజు మాట్లాడుతూ ఈ దేశంలో ఉండే బడుగు బలహీన వర్గాలకు పిలువబడే శూద్రులకు విద్య నేర్పిన మొట్టమొదటి గురువు జ్యోతిరావు పూలే తన ఇంటిని పాఠశాలగా మార్చిన పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పి ఈ దేశంలో ఉండే బీసీ ఎస్సీ ఎస్టీ, అగ్రవర్ణాలైన మహిళలకు సైతం విద్యను అందించిన మహానుభావుడు ఈ దేశంలో ఉండే బిసి ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల కోసం తనకు పిల్లలే వద్దనుకున్న మహాత్మ జ్యోతిరావు పూలే అంటూ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ వర్ధన్నపేట నియోజకవర్గం ఉపాధ్యక్షులు పోలేపాక శ్రీధర్ సంపత్ బిఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో పూలేకు నివాళులు అర్పించిన కాంగ్రెస్



**మల్లాపూర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మల్లాపూర్ ఇంచార్జ్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్ పీజీ. సుదర్శన్ దంతురి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్ గౌడ్, బెల్లం గట్టయ్య, మెరుపుల బాలరాజ్ గౌడ్, పర్వాతలు, ఫాసుదిన్, మనోహర్, జోష్, శ్రీనివాస రెడ్డి, ఎస్.వి.కిట్టు, వర్మ శ్రీనివా రెడ్డి, పంజలా శ్రీనివాస, ఉపేందర్ రెడ్డి, సతీష్, కళావతి, నిర్మల రెడ్డి, ముజీబ్, ఫెరోజ్, వినేష్, యాదవ్, ప్రవీణ్ గౌడ్, అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నా లక్ష్యం అధికారులూ సహకరించండి

### రాజానగరం ఎమ్మెల్యే బల రామకృష్ణ



**కోరుకొండ, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో శుక్రవారం మండల అధికారులతో జరిగిన రివ్యూ సమావేశంలో పాల్గొని పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి నా ఎజెండా గా.ఒక విజన్ తో ముందుకు వెళ్తున్నాను అని అభివృద్ధి సంక్షేమం నా లక్ష్యం, నా మిషన్ అంటూ ఇందుకు నాయకులు, అధికారుల సహాయ సహకారాలు అందజేయాలని ఆయన అన్నారు. సమన్వయంతో పనిచేద్దాం.కోరుకొండ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళదాం. అందరికీ మంచి చేయాలనేదే నా తపన తప్ప విధ్వంసం కాదు అంటూ నేను 24/7 ప్రజల కోసం పనిచేయడానికి వచ్చానని ప్రభుత్వ ఉద్యోగుల సహాయ సహకారాలతో పనిచేద్దాం ప్రభుత్వ పథకాలు అమలు చేసే సమయంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఉద్యోగులు సకాలంలో స్పందించడం వలన ప్రజలకు పథకాలు చేరతాయి అంటూ నేను గ్రామాల్లో పర్యటనకు వెళ్ళినప్పుడు స్థానిక నాయకులు, గ్రామస్తులు ముఖ్యంగా డ్రైనేజి సమస్య అస్తవ్యస్తంగా ఉందని నా దృష్టికి తీసుకువస్తున్నారు. కోరుకొండ మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఎన్ని డ్రైన్లు ఉన్నాయి, అవి ఎంత దూరం ఉన్నాయి. అవి ఏ పరిస్థితుల్లో ఉన్నాయి, ఎక్కడెక్కడ కొత్తవి నిర్మించాలి అనే దానిపై సమగ్ర నివేదిక ను అందజేస్తే నేను సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. అలాగే సీసీ రోడ్లు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. వాటి మీద కూడా పూర్తి నివేదిక అందజేయాలి. ఏ గ్రామాల్లో కూడా డ్రైనేజి సమస్య, సీసీ రోడ్ల సమస్య ఉండకూడదు అనేది నా లక్ష్యం కనెక్టింగ్ రోడ్స్ వివరాలు కూడా సిద్ధం చేయండి. అలాగే విద్యుత్ శాఖ వారు గ్రామాల్లో విద్యుత్ స్థంబాలు ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో, పాత వాటిని తీసి కొత్తవి ఎక్కడెక్కడ వేయాలో వివరాలు అందజేయాలంటూ స్మశాన వాటికలో సరైన సదుపాయాలు కల్పించేందుకు నివేదిక నివేదిక తయారు చేయాలని 650 కోట్ల రూపాయలతో వాటర్ గ్రిడ్ రాబోతుంది. కనుక త్రాగు నీటి సమస్య లేకుండా పరిష్కారించాలంటే పైప్ లైన్స్ ఎక్కడ వేయాలో కూడా నివేదిక తయారు చేయాలి. వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగు నీరు సమస్య లేకుండా చూడాల్సిన భాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేసారు. మనమందరం కలిసి కట్టుగా పనిచేద్దాం. ప్రజలకు మంచి సేవలను అందిద్దాం అని మండల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈవోపీ అండ్ ఆర్డి వ్యవసాయ అధికారి, వివిధ శాఖలకు చెందిన వారు మరియు జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న బిజెపి

- రాజ్యాంగాన్ని కాపాడేందుకు సమాజం అంతా ఒక్కటవ్వాలి
- మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని తక్షణమే అందరూ మెల్కోని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని బర్రె జహంగీర్ ఆరోపించారు. జై బాపు, జై బీం, జై సంవిధాన్ అంటూ ముస్లిం సోదరులు ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని ముస్లిం దర్గాలలో తిరుగుతూ కర పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అమిత్ షా, గాంధీని, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను నిండు పార్లమెంట్లో అవమాన పరిచాడని అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను మేల్కొలిపి ఈనెల 5 నుండి 14వ తేది అంబేద్కర్ జయంతి వరకు జరిగే ఉత్సవ వేడుకల్లో ముస్లిం సోదరులు ఎక్కువగా పాల్గొని హైదరాబాద్ చౌరస్తా నుండి బీమ్ యాత్ర విజయవంతం చేయడం కోసం కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు ఎండి సలావుద్దీన్ నజీమా, ఎండి అజీమ్, ఎండి లయక్ అహ్మద్, బబ్లూ, ఎండి అఖిల్, ఎండి రహీం, ఎండి భారీ, ఇటికల దేవేందర్ మాదిగ, సిరిపంగ శివలింగం, బానోత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ మూర్తి మహాత్మ పూలే

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**హనుమకొండ, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్సిఈ లోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగిందని భారత దేశ తొలి తరం సామాజిక విప్లవ మూర్తి పూలే నని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరాని తనాన్ని ఎండగట్టి, సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతా వాధి, మానవ హక్కులకై ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికై పాటుపడిన ఆదర్శప్రాయుడు, సమ సమాజ స్థాపనలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే సేవలను నిరంతరం స్మరించుకుంటూ సమాజంలో ముందుకు సాగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,హెల్ హెచ్ పియస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజ్మీరా వెంకట్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు నమీండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహామనిషి జ్యోతిబాపూలే..

### తెలంగాణ లిఉద్యమకారుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి



**జవహర్ నగర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మెజారిటీ ప్రజలైన నిమ్న జాతి వర్గాల ప్రజలకు మహామనిషి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి కొనియాడారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ధళిత సంక్షేమం భవన్ లో జ్యోతిరావు పూలే 199 వ జయంతి సభ జరిగింది. తెలంగాణ ఉద్యమ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆ సంస్థ రాష్ట్ర నాయకులు బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతితిగా పాల్గొన్న సుల్తాన్ యాదగిరి ప్రసంగిస్తూ ఎన్నో వేల సంవత్సరాలుగా పంచములకు విద్య అందని ద్రాక్షపండుగా ఉన్న సమయంలో వారిలో అక్షర జ్ఞానాన్ని అందించిన మహాయోదుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. మహిళల ఉనికికి, వారి అభివృద్ధికి పూలే దంపతుల క్రుషి, పట్టుదల నేటి సామాజిక అభివృద్ధి లో వారి పాత్రను మరువలేమని అన్నారు. పూణేలో బాలిక పాఠశాల ఏర్పాటుతో దేశ భవిష్యత్తుకు బాటలేశారని అన్నారు. సతీసహగమనాన్ని, అంటరాని తనాన్ని వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. వితంతు వివాహలను ప్రోత్సహించి, సమానత్వం కోసం పరితపించిన వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని కీర్తించారు. ఇలాంటి క్రమంలో అసమానతలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన పూలే దంపతుల ఆశయాల సాధనలో సమసమాజస్థాపనలో నడుం కట్టాలని సుల్తాన్ యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గడ్డం శ్రీనివాస్, సిపిఎం శివన్నారాయణ, నగేష్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, సుప్రియ రెడ్డి, పీఓడభ్ల్యూ(విముక్తి) పి.సునీత, మహానీయుల ఉత్సవ కమిటీ సాక్షి సురేందర్, పరుశురాం, టియుజేఏసిప్రపుల్ రాంరెడ్డి, చర్చుల చంద్రన్న ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేధిక ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి, తెలంగాణ ఉద్యమ మహిళా వేధిక బాకారం లావణ్య, సిజి, బహుజన రక్షణ సమితి విజయ్ శంకర్మరియు ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. అనంతరం జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## బుడగ జంగాలతో సన్నబియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే బీర్ల



**ఆలేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని బుడగ జంగాల కుటుంబంలో సన్న బియ్యంతో భోజనం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ సన్న బియ్యం తింటూ ప్రజలందరి జనాదరణ చూరగొన్నదని సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మహిళా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం పద్మ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్ మల్లెల శ్రీకాంత్,కాసుల భాస్కర్ బుడగ జంగాల కాలనీ కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో పూలే జయంతి వేడుకలు



**అడ్డగూడూరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన్నాగిటి జోజి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్య కోసం కృషి చేశారాని అన్నారు. మహిళలు తరగతులకు హాజరు కావడానికి వీలు కల్పించిన మొదటి వ్యక్తులు వీరు.మహాత్మా జ్యోతిబా పూలే జయంతి నాడు, మనమందరం ఆయన సమాజానికి చేసిన కృషిని గుర్తుంచుకుని జరుపుకోవాలి. సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, చేసిన త్యాగాలను మనం పరిగణనలోకి తీసుకోవాలనీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెడ చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిత్తలూరు, సోమన్న మాజీ డైరెక్టర్ బోడ యాదగిరి, బాలెంల సురేష్, కన్నెబోయిన గంగరాజు, బొమ్మగాని సైదులు,అలువాల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య అల్లం వెంకన్న,చెరుకు వెంకన్న బాకీ రాంబాబు మధు, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## పూలే సేవలు ఆదర్శనీయం



**ఉప్పల్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఆదర్శనీయం అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎంఏ జలీల్ భాషా పేర్కొన్నారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు, మహిళల హక్కుల కోసం గళమెత్తిన యుగపురుషుడు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రబ్బానీ భాయ్, జంగారెడ్డి, చెంచుల్, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభ గోడపత్రిక ఆవిష్కరణ



**భువనగిరి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి తో కలిసి ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గోడపత్రిక లను ఆవిష్కరించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో అవమానాలు, అవహేళనలు, అన్నిటినీ అధిగమించి, దస్వరాష్ట్రాన్ని సాధించి 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపిన జెండా గులాబీ జెండా 24 వసంతాలు పూర్తి చేసుకుని 25 వ వసంతంలోకి అడుగు పెడుతుందని వివరించారు.



అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రామంత పూర్ డివిజన్ పరిధిలోని న్యూ గోకుల్ నగర్ లో అయ్యప్ప దేవాలయంలో విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పవన్, శ్రీనివాస్ రెడ్డి కిషోర్ జాహాగీర్ చంద్ పాష, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*-రామంతపూర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):*

## ఏటూరు నాగారంలో పూలే జయంతి వేడుకలు



**ఏటూరు నాగారం, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మండలంలోని సామాజిక వైద్యశాలలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తన కుటుంబంతో సహా సంఘ సేవకు అంకితం చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని, ఎంతోమంది బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, తన సర్వస్వం సంఘ సేవకు అంకితం చేసిన మహానీయుడని రఘు కొనియాడారు. అనంతరం సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సురేష్ కుమార్, సాయిని శ్రీనివాస్, గీకురు భాగ్య, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రధాని ఫోటో పెట్టాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ లోని మున్సిపల్ ఆఫీస్, జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం చౌక ధరల దుకాణం నందు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఉండాలన్న ఉద్దేశంతో బీజేపీ నాయకులు కమిషనర్ వెంకట్రావుకు, రేషన్ దుకాణంలో నరేంద్ర మోడీ ఫోటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు వివేకానంద గౌడ్ ,మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శాంత కుమార్, జల్పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, బిజెపి ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మురళి, భరత్,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ -3 భూ పోరాట కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి హాజరై జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్, అజ్మీర హరి సింగ్ నాయక్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కేతరాజు నరసింహ, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వట్టి నవనీత, ఏఐటియుసి నాయకులు దవుల రాములు, ఆవుల యాదగిరి, లాలప్ప, ఈశ్వరయ్య, ధూపం మధు, నన్నే షాప్, రమేష్ నాయక్, సుధాకర్, వీరేష్, కారంపూడి నరసింహ, విద్యార్థి నాయకులు, మహిళా సమైక్య నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల చెంతకు దారి తప్పిన దుప్పి



**దమ్మపేట, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన కొందరు మేకల కాపరులు తమ మేకల గుంపుతో కలిసి ఓ దుప్పి పిల్ల రావటాన్ని గమనించారు. ఇట్టి సమాచారాన్ని స్థానికులు వెంటనే దమ్మపేట మండల అటవీ శాఖ అధికారులకు అందించగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ఏ.కరుణాకరచారి తన సిబ్బందితో కలిసి గ్రామపెద్ద జలగం శ్రీనివారావు సమక్షంలో దుప్పిని స్వాదీనం చేసుకున్నారు. స్వాదీనం చేసుకున్న అనంతరం దుప్పిని కిన్నెరసాని అభయారణ్యానికి అధికారులు తరలించారు.

# పూలేకు నివాళులు అర్పించిన బిజెపి బిఆర్ఎస్ నేతలు

### మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పురిలో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది పూలే. సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటి సారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్షమొలల లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

### శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ జాకీర్ హుస్సేన్



**హైదరాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఫాస్ట్ ఫుడ్ బేకరీ ఫుడ్ ను కొందరు అలవాటుగా తినడం వలన, కలుషిత ఆహారాలు తినడం వలన, సంక్రమించే వ్యాధులలో అర్షమొలలు వ్యాధి ఒకటని సీనియర్ శస్త్ర వైద్యులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ వెల్లడించారు. కలుషిత ఆహార పదార్థాలతో పాటు, మలబద్ధకం ఒక కారణమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా ఆధ్వర్యంలో తనతో పాటు ఆర్. ఎం.ఓ శస్త్ర వైద్యులు డాక్టర్ క్రాంతి కిరణ్ శస్త్ర చికిత్స వైద్య విభాగానికి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. అర్షమొలలు వ్యాధి రావడానికి కారణాలు తెలిపారు. మహిళలు గర్భధారణ సమయంలో హార్మోన్ల ప్రభావం ఒక కారణమని తెలిపారు. పోషక విలువలు కలిగిన ఆహారం తినకపోవడం, తినే ఆహారంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు తక్కువగా ఉండడం, నీరు తక్కువ మోతాదులో త్రాగడం, సరైన వ్యాయామం లేకపోవడం తదితర కారణాలు తెలిపారు. లక్షణాలు పేర్కొన్నారు. మలబద్ధకం, రక్త స్రావం కావడం, నొప్పిగా ఉండడం, తదితర లక్షణాలు తెలిపారు. లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం అని హితవు పలికారు. ప్రాథమిక దశలో ప్రాథమిక వైద్యంలో భాగంగా మాత్రలు, ఔషధాలతో వ్యాధి నయం చేయడానికి కృషి చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. వ్యాధి ముదిరితే మాత్రం ఓపెన్ సర్జరీ శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని విశ్లేషించారు. ఒకప్పుడు వయసు పైబడిన వారికి అర్షమొలలు అనారోగ్య సమస్య సంక్రమించేదని గుర్తు చేశారు. నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలలో 8 నుండి 10మందికి అర్షమొలలు ఓపెన్ సర్జరీ శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మారిన జీవనశైలితో 25 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు వయస్సు వారు అధికంగా ఈ సమస్యకు గురి అవుతున్నారని స్పష్టం చేశారు. జీవనశైలిని మార్చుకుని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాకాలలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**చంద్రగిరి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి సమీపంలో ఆటో స్టాండ్ వద్ద జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాకాల సబ్ రిజిస్ట్రార్ రహంతుల్లా విచ్చేసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేశారు.కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ రావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అత్యంత పేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలు,బాధలు అనుభవించి సమాజంలో సమానత్వం కోసం పోరాడినటువంటి ఏకైక వ్యక్తి అని పేర్కొన్నారు.అంతే కాకుండా మహిళల అభివృద్ధి కొరకు కృషి చేశారని తెలియజేశారు.1827 ఏప్రిల్ 11 పూణే నగరంలో జన్మించిన పూలే ఉన్నత విద్య నభ్యసించారు. బాలికలు మహిళలు సమాజంలో గౌరవం పొందాలంటే విద్య ఒక్కటే మార్గమని తలంచి 1948లో బాలికల పాఠశాల ఏర్పాటుచేసి తొలి గురువుగా సావిత్రిబాయి పూలే ద్వారా వేలమంది బాలికలకు మహిళలకు విద్య నేర్పించి సమాజంలో చైతన్యాన్ని కలిగించారు.1873లో సత్యశోధక్ సంస్థ ఏర్పాటు చేసి హిందూ సామాజిక వ్యవస్థలో ఉన్న అసమానతలపై పోరాటం చేశారు."గులాం గిరి"అనే రచనతో అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ప్రశ్నించడం,ఆ రోజుల్లో సంచలనం అయింది. బ్రాహ్మణుల,అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ దళితులు బడుగు బలహీన వర్గాల హక్కులపై, కుల వివక్ష,లింగ వివక్ష పై తను జీవించిన 63 సంవత్సరాల కాలంలో నిరంతరం పోరాటం చేశారు.భారతదేశంలో తొలి సామాజిక వేత్తగా సంఘ సంస్కర్తగా ఆ మహనీయుని సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ రోజున సామాజిక సంస్థాపన దివస్ పేరుతో జరుపు కుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రవి,మండల అధ్యక్షుడు నరేంద్ర, సిఐటియు మండల కన్వీనర్,రాజగోపాల్,రమణ,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడు



### మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి

**పెబ్బేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు.ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ అణగారినవర్గాలకోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఆమె కొనియాడారు. ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం,మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రసంసించారు. చదువులతోనే సమన్యాయం,అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు అని చెప్పుకొచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే మార్గంలోనే తాము పయనిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, యుగంధర్ రెడ్డి,గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్‌గౌడ్,జగదీశ్వర్‌రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేష్, ఎండి.షకిల్,వనంమల్లేష్,తాటికొండకృష్ణ, ముదిరాజ్ సంఘం నాయకులు గోల్డ్ బాలస్వామి,సహదేవుడు,ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు ఎక్కువగా వస్తే సెక్షన్ ఏఈకి ఫిర్యాదు చేయండి

### అంబర్ పేట సబ్ డివిజన్ ఏడీఈ సీనయ్య



**అంబర్ పేట, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** పాత మీటర్ స్థానంలో కొత్త మీటర్, బిల్లు వాయింపుతో లబోదిబో మంటున్న పేద కుటుంబం అనే శీర్షికతో 'నిఘా న్యూస్' తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్తా కథనానికి ట్రాన్స్ కో ఉన్నతాధికారులు స్పందించారు. దీనిపై ట్రాన్స్ కో అంబర్ పేట సబ్ డివిజన్ ఏడీఈ కందగట్ల సీనయ్య శుక్రవారం వార్తా కథనం పై వివరణ ఇచ్చారు. ట్రాన్స్ కో అంబర్ పేట సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పాత కరెంటు మీటర్లను అంచలంచెలుగా మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న మీటర్లు అన్నీ కూడా 'నాన్ హై క్వాలిటీ' మీటర్లు ఉన్నాయని చెప్పారు. వాటి స్థానంలో ప్రస్తుతం 'హై క్వాలిటీ' మీటర్లను అమర్చుతున్నామన్నారు. దీని ద్వారా స్కాన్ చేసిన వెంటనే మీటరు రీడింగ్ వస్తుందని తెలిపారు. ఇందులో కరెంటు మీటరు స్టేటస్ ప్రకారం రీడింగ్ తీయడం ఉంటుందన్నారు. స్టేటస్ ఒకటి ఉంటే రన్నింగ్ అని, రెండు ఉంటే ఆగిపోయిందని, మూడు ఉంటే డిస్కనెక్షన్ అని, స్టేటస్ నాలుగు వస్తే మీటరు మార్చాలని వస్తుందని వెల్లడించారు. స్టేటస్ ప్రకారం మీటరు మార్చడం జరుగుతుందని తెలిపారు. నాన్ ఐఆర్ మీటర్లను ఇప్పుడు ఐఆర్ మీటర్లుగా మారుస్తున్నామని, ఈ నేపథ్యంలో ఒక నెల యావరేజ్ బిల్లు వస్తుందని చెప్పారు. మీటరు మార్చుకున్న వినియోగదారులు బిల్లు ఎక్కువగా వస్తే సంబంధిత సెక్షన్ ఏఈ దగ్గరకు వెళ్లి రిప్రజెంటేషన్ ఇస్తే ఎక్కువగా వచ్చిన బిల్లును వెంటనే సరిచేస్తామని తెలిపారు. వినియోగదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదరు. కరెంటు మీటరు స్టేటస్ రెండు అంటే ఆగిపోతే ఉచితంగా మారుస్తామని పేర్కొన్నారు. ఒకవేళ కాలిపోతే మాత్రం సింగిల్ ఫేజ్ మీటరైతే రూ.1200లు, త్రీఫేజ్ మీటరైతే రూ.2,700 డీడీ తీసి ఫీవర్ హాస్పిటల్ వెనుకవైపు గల కస్టమర్ కేర్ సెంటర్లో ఇవ్వాలని ఏడీఈ చెప్పారు. ఇప్పటి వరకు 90 శాతం పైగా కొత్త మీటర్లను మార్చడం జరిగిందని తెలిపారు. గోల్నాక వినాయకనగర్ కు చెందిన శ్రీధర్ విషయంలో కూడా ఇదే జరిగిందని, వారి బిల్లు విషయంలో రివైజ్ చేస్తామని చెప్పారు.

## స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన కార్పొరేటర్



**ఉప్పల్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండీఏ లే అవుట్ లో ఏర్పాటు చేసిన ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ లే అవుట్ లో తొలిసారిగా ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేశారు. భగాయత్ లో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుతో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా రజిత రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్ యజమాని మేకల కరుణాకర్ రెడ్డిని కార్పొరేటర్ రజితా రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మేకల వెంకట్ రెడ్డి, మేకల రంగ రెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, మందుముల అంజి రెడ్డి, ఈగ సంతోష్ ముదిరాజ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, మోహన్ నాయక్, నాగు నాయక్, పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో బిజెపి స్వచ్ఛ భారత్



**ఘట్ కేసర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన సహకారాన్ని ప్రజలకు వివరించడానికి ఏప్రిల్ 11,12 13 న తల పెట్టిన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా 344, 345 బూత్లలో పోచారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోని ముత్యాలమ్మ గుడిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గత 11 సంవత్సరాల కాలంలో మోధీ ప్రభుత్వం తలపెట్టినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వీధులల్లో పేరుకుపోయిన చెత్తను ఊడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ గిరిజన మోర్చా నాయకులు బిక్కు నాథ్ నాయక్, పోచారం మున్సిపాలిటీ ఇన్చార్జి రాసాల నర్సింగ్ రావు, కోన మల్లేష్, ఉపాధ్యక్షులు తావు నాయక్,శ్రీనివాస్ రెడ్డి, రేతి వెంకటేష్, ఆకాష్ నాయక్, రాజా రమేష్, రావుల శ్రీకాంత్, వంశీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



**అంబర్ పేట్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయూర్ శ్రీకృష్ణ మందిర్ లో శుక్రవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి వారి మహాపడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ పెద్ద ఎత్తున జరిగింది. శ్రీ అయ్యప్ప సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని అయ్యప్పస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిని పూలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా చేసిన భజన కార్యక్రమం, దీపాలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఓంకార్ గౌడ్, మధుమోహన్, నర్సింహారావు, నాగేశ్వర్ రెడ్డి, రోహిత్, నిఖిల్, చంద్రారెడ్డి, విష్ణు, డాక్టర్ సురేష్ గౌడ్, డాక్టర్ డాక్టర్.అజయ్ కుమార్, బుచ్చిరెడ్డి, ఎం.సతీష్ ముదిరాజ్, వర్కాల కృష్ణ, వన్నాడి రమేష్, తిరుపతి గుప్తా, చంద్రమౌళి, పులి శ్రీధర్, రాఘవ, మహేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో మధుర ఇండస్ట్రీస్ కంపెనీ ప్రారంభం



**కీసర, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** కీసర మండలం ప్రజలకు శుభ పరిణామం యాదగిరి పల్లి గ్రామంలో నూతన కంపెనీ ప్రారంభోత్సవం. ఈ సందర్భంగా మధుర ఇండస్ట్రీస్ కంపెనీలో ప్రముఖ యజ్ఞ పంతులు రఘువ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి శత చాండి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త వి వి కే ఇంజనీరింగ్ వర్కర్స్ అధినేత కొరవి వేణుగోపాల్, మధురేఖ పూజలు నిర్వహించారు. కీసర మండలంలో చుట్టుప్రక్కల నివసించే ప్రజలకు మంచి శుభ పరిణామం అని ఉద్యోగ అవకాశాలు పేద ఎత్తున వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీలో పనిచేసే కార్మికులకు నూతన వస్త్రాలు కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని అంబర్ పేట అలీకేఫ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి సామాజిక కార్యకర్త, న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అంబర్ పేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు నర్సింగరావు, సరిత తదితరులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):*

## స్వచ్ భారత్ నిర్వహించిన భాజపా నేతలు



**మేడ్చల్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గల హనుమాన్ మందిరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, భాజపా జిల్లా నాయుకులు అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రణజిత్ మోహన్, భాజపా నాయకులు జైతువాలా కిషన్, కృష్ణ, మహేష్ యువమోర్చ నాయకులు విక్రమ్, నవీన్,శ్రీకాంత్,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో పూలే జయంతి వేడుకలు

### తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివిటి మల్లయ్య




**రామంతపూర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రామంతపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివిటి మల్లయ్య హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు బడుగు బలహీన వర్గాలకు ఎంతో దోహదపడ్డావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేపీ శాంత వెంకట్రావు సబిత రాజ్యలక్ష్మి డి సురేష్ కే లక్ష్మణ్ మల్లేష్ యాదవ్ తదితరులు తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## నీటి సరఫరా చేయకుండానే బిల్లుల మోత

### మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ వార్డు శివసాయి నగర్,వెంకటేశ్వర్ నగర్ కాలనీలో త్రాగు నీరు సరఫరా చేయడం లేదని నీటి ఏద్దది తీవ్రంగా ఉందని వార్డు మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు.ఈ సందర్బంగా కాలనీ వాసులతో కలసి హెచ్ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్బి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని ఆయన చాంబర్లో కలిసి నీటి సరఫరా సక్రమంగా చేపట్టాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మాట్లాడుతూ నీటి కనెక్షన్ ఇచ్చి క్యాన్ నెంబర్ మంజూరు చేశారని, కానీ త్రాగునీటిని మాత్రం సరఫరా చేయడం లేదన్నారు.బిల్లులు మాత్రం నెలనెలా వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా త్రాగునీటిని సక్రమంగా అందించి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శివసాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ రమణారెడ్డి, రామారావు, రమేష్, సాగర్,వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ సాగర్ తదితరులు ఉన్నారు.

# పటాన్చెరులో పూలే జయంతి వేడుకలు

- సొంత నిధులతో పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, మహిళల విద్య కోసం విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భవిష్యత్తు తరాలకు వారి ఆశయాలను అందించాలన్న సమన్నత లక్ష్యంతో సొంత నిధులచే పటాన్చెరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని పటాన్చెరువు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18వ శతాబ్దంలో సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలో మహిళా విద్యకు బాధ్యురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. వారి ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, కొమరగూడెం వెంకటేష్, నరసింహారెడ్డి, రుద్రారం శంకర్, పృథ్వీరాజ్, అశోక్, ప్రకాష్ రావు, నర్రా బిక్షపతి, శంకర్, కుమార్, నీవర్తిదేవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

### సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక శామల్ నాయక్




**ములుగు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగులు భవన్ లో సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా కార్యదర్శి బాదావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం ఘనం గా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు పోరిక శామల్ నాయక్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే సమాజం లోని రుగ్మతలు పోవాలంటే ప్రతి మానవుడు విద్య నేర్చుకోవాలని బావించి తన సతీమణి సావిత్రి బాయి పూలేకి విద్యా నేర్పి అణగారిన మహిళలకు విద్య నేర్పడానికి ఎంతో కృషి చేశారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. అంటరాని తనం, కులవివక్ష వ్యతిరేక ఉద్యమం చేసిన మహాత్ముడు పూలే అని,విద్యా ద్వారానే ప్రతి మనిషి ఓటుచైతన్యం పొంది దేశంలోని అగ్రకులాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజా స్వామ్యం నెలకొల్పాలని చూశారన్నారు. అంబేద్కర్ అందించిన ఓటు హక్కు అనే మహాయుధం ద్వారానే అణగారిన వర్గాలకు అధికారం వస్తుందని తెలిపారు. ఓటు మనదే అధికారం మనదే అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పూలే అని శామల్ నాయక్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్,నాయకులు బిట్ల కొమురయ్య,డప్పు కళాకారుడు దూడ పాక రాజేందర్, రత్నం రాజేందర్, మేకల సాంబయ్య, సంపంగి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన సిఐ




**రామన్నపేట, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రామన్నపేట మండలం కేంద్రంలో ఏప్రిల్14 నుంచి 20 వరకు 6 రోజులపాటు 16మండలాలు, 55 గ్రామాలు 250 కిలోమీటర్లు డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరిచేందుకు డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ వీరన్న,ఎక్సైజ్ ఎస్సై శోభారాణి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని మాదకద్రవ్యాలు మారుమూల గ్రామాల్లోకి, పాఠశాలల వరకు చేరడం ఆందోళనకరమైన విషయమని అన్నారు. గ్రామాల్లో యువత డ్రగ్స్ గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి నిండు జీవితాలను బలి చేసుకుంటున్నారని యువతలో చైతన్యం తీసుకురావడానికి సైకిల్ యాత్ర దోహదం చేస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్, మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, మాజీ జిల్లా నాయకులు మునుకుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల నాయకులు ఆకిటి శీను, మేడి ముకుంద, గుణగంటి మల్లేష్, కూనూరు నరేష్, ఆవనగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో పూలే జయంతి వేడుకలు



**ఘట్ కేసర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ సబితా మాట్లాడుతూ సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రధాత, రాజ్యాంగ రక్షణ ఉద్యమాలే పూలే అని కొనియాడారు. పూలే నేటి తరానికి ఆదర్శప్రాయుడని అన్నారు. పూలే స్ఫూర్తి తో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడాలన్నారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని ఆమె అన్నారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యో ప్రమాదం ఉందని అన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడని ఆమె విమర్శించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద శక్తులను ఓడించి రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బి సునీత, స్వరూప, లక్ష్మమ్మ, మాధవి, సంధ్య, శోభ కవిత, సీత, అనూషిక, రమ్య, స్వాతి, మంజుల, శంకరమ్మ, భారతమ్మ, పార్వతమ్మ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాషకు ప్రాధాన్యత ఇవ్వాలి: జన్ సేవా సంఘ్




**హైదరాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరి 25న మాతృభాష తెలుగు అన్ని సబ్జెక్టుల్లో తప్పనిసరి అని ప్రకటించిందని, దీనివల్ల వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణలో స్థిరపడిన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని జన సేవా సంఘ్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జన్ సేవా సంఘ్ అధ్యక్షుడు ఆర్.పి.సింగ్, ప్రధాన కార్యదర్శి రాజురంజన్ చౌబే, కోశాధికారి విసిత్ కుమార్ సింగ్ లు మాట్లాడారు. ప్రభుత్వం మాతృభాష తెలుగును తప్పనిసరి చేయడం వల్ల సీబీఎస్ఇ, ఐసీఎస్ఇ, ఐబీ తదితర బోర్డు ఎగ్జామ్ రాసే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని వారన్నారు. భాషను తీసుకునే స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకి ఇవ్వాలన్నారు. బలవంతంగా మాతృభాషను రుద్దడం వల్ల విద్యార్థులకు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశభాష హిందీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హిందీ భాషకు ప్రాధాన్యత ఇస్తే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవింద్ తివారి, ఆరేందర్ చౌబే, ఎస్.పి.సింగ్, బసంత్ సింగ్ ఎండి.మునావత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలిగొండ, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ మండలం వేములకొండ గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పుట్ట, చైర్మన్లు డి. ఆర్.డి.ఓ నాగిరెడ్డి సివిల్ సప్లై డి సి ఎస్ ఓ నవజాత డి ఎం హరికృష్ణ డిటి బాలమణి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆర్ ఐ ఎంపిఓ పంచాయతీ కార్యదర్శి ఏపిఎం జానీ, సిసి నరసింహ వీవోఏలు ధనుంజయ సునీత వివో అధ్యక్షురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ యాదవ్ మిత్ర కాలనీ కి చెందిన రవికుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టుకోగా, రూ.60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయ్యింది. శుక్రవారం చెక్కును రవికుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నాయకులు గోకరి సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

*–రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):*

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిఎంఆర్



**రామచంద్రాపురం, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వడ్ల పైన క్వింటాలుకు 2,320 రూపాయలు తోపాటు అదనంగా 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెలిమెల పిఎసిఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**మద్దూర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కమిటీ సభ్యులు మొహ్మద్ అలీ కోరారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం పెదిరిపాడ్ గ్రామంలో సీపీఎం పార్టీ, డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రంని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మొహ్మద్ అలీ, అశోక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపద్యక్షులు భారత్, సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ పంచ భూతాలలో ఒకటిగా ఉన్న నీరుని వృథా చేయవద్దని, నీటి నిల్వలు పరిరక్షించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నీటి యుద్ధాలు రాకుండా ఉండాలంటే నీటిని వృథా చేయకుండా, నీటిని సంరక్షించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీపీఎం నాయకులు సుక్కప్ప, డి.వెంకట్, బలప్ప, డివైఎఫ్ఐ నాయకులు కనకప్ప, సి.అంజి, నరేష్, కృష్ణ, అమీర్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనసభాపతి గడ్డం ప్రసాద్,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్ర నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ప్రాంతంలోని పులే జయంతి వేడుకను పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు, రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవ్పల్లిలా కార్పొరేటర్లు అర్చన జయ ప్రకాశ్, సంగీత, గౌరీశంకర్,తోకల శ్రీనివాస్ రెడ్డి గుడిమల్కాపూర్, నార్సింగి వ్యవసాయ కమిటీలా చైర్మన్లు తలారి మల్లేష్, వేణు గౌడ్, హాజరయ్యారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కులరహిత నిర్మూలన కోసం పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు.ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు పూలే నిరంతరం తపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై భారం పడుతున్నా పథకాల అమలుకు కృషి

### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**శామీర్ పేట, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వంపై భారం పడుతున్న పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట్ మండలంలోని తూముకుంట లోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ లో ఎంపీ ఈటల రాజేందర్ తోకలిసి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వంపై భారం పడుతున్న పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా ఎంపీ తదితరులతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, వంటగ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ప్రతి నిరుపేదకు సన్నబియ్యం పంపిణీ తదితరాలు దేశంలో ఎక్కడలేని విధంగా అమలవుతున్నాయని పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఘట్కేసర్ లో 116, కాప్రా లో 36, మేడ్చల్లో 52, మూడు చింతలపల్లిలో 25, మేడిపల్లిలో 102, షామీర్పేట్ లో 58 మొత్తం 389 మంది లబ్ధిదారులకు సుమారు 4 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పట్నం మహేందర్ రెడ్డి, ఈటల లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవరయంజాల్ లోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల కళ్యాణ మహోత్సవంలో హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**వలిగొండ, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఈనెల 21న సికింద్రాబాద్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు బత్తిని సహదేవ్,ఉద్యమ కళాకారుల ఫోరం అధ్యక్షుడు మల్లంవెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కార్యదర్శి కదిరేని స్వామి, ఏక్కల దేవి శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎదురు గట్ల చిన్నయాదగిరి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు... ఉద్యోగాలు కల్పించి ఆదుకుంటాం



### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

**తాండూరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులకు వివిధ కంపెనీల సహాయంతో ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని గ్లోబల్ యువతరం ఫౌండేషన్, బీసీ సంఘం ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో సింధు జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పది మల్టీ నేషనల్ కంపెనీల(టెక్ మహీంద్రా, ఎబుక్యాస్, అపోలో ఫార్మసీ, శ్రీరామ్ చిట్స్, విజయ దయాగ్నొస్టిక్, మెడిప్లస్, ముత్తూట్ ఫైనాన్స్, మార్వెల్ బయోకేం, (ఫెడరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) హెచ్ఆర్లు కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు. తాండూరు మరియు చుట్టుపక్కల ప్రాంతం నుండి దాదాపుగా 300 పైగా నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. 86 మందికి పైగా నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో జివైఎఫ్ మరియు బీసీ సంఘం ప్రతినిధులు నియామక పత్రం అందజేశారు. మహాత్మ జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలతో జాబ్ మేళాలు నిర్వహిస్తామని అన్నారు. తాండూరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాండూరు ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వివిధ కంపెనీలలో ఉద్యోగాల నియామక పత్రాలను అందుకున్న యువతీ యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మేడ్చల్ లో పూలే జయంతి వేడుకలు



**మేడ్చల్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ అంటరానితనం,కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు సమాజంలో సగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని గళమెత్తిన యుగ పురుషుడు,సామాజిక అంతరాలపై తన కలంతో 'గులాంగిరి' ద్వారా యుద్ధశంఖం పూరించిన యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని అన్నారు.అసెంబ్లీలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారిని గౌరవించుకోవాలి అని భాస్కర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ కో-అప్షన్ మెంబర్ నవిన్ రెడ్డి, శైలెందర్,యూత్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్, రాజు కుమార్, రమేష్ యాదవ్, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర నరసింహ ఆలయంలో మండపాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే



**బెల్లంకొండ, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** కేతవరం గ్రామంలో శ్రీ వజ్ర నరసింహ స్వామిని దర్శించుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డిని ఆలయ మర్యాదలతో శుక్రవారం ఆహ్వానించారు. స్వామి వారి కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో వెంకటేశ్వర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పాశం నరసింహారెడ్డి అర్చకులు కృష్ణమాచార్యులు బృందం, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్ కె మస్తాన్ షరీఫ్ , సర్పంచి జ్యోతి సముద్రం, కోర కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నల్ల మేకల లక్ష్మీనారాయణ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా టిడిఆర్ బాండ్ల ప్రక్రియ జరగాలి

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్ మౌర్య



**తిరుపతి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** టిడిఆర్ బాండ్ల ఆన్ లైన్ రిజిస్ట్రేషన్, నమోదు, తదితర అంశాలను ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ బాండ్ల మేళాను శుక్రవారం కమిషనర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఆన్ లైన్ అయ్యాయి, ఎవరెవరి దరఖాస్తులు ఏ స్టేజ్ లో ఉన్నాయని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దరఖాస్తుల నమోదు ప్రక్రియా ఆలస్యం అవుతోందని అన్నారు. ఆయా మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించిన అధికారులు ప్రజలకు ఫోన్ చేసి వారి వివరాలు స్వయంగా సేకరించాలని ఆదేశించారు. సెలవు రోజుల్లో కూడా ఉండి ఆన్ లైన్ చేయించాలని అన్నారు. ఈ నెల 20 వ తేదీ లోపు అన్ని టిడిఆర్ బాండ్లు గిఫ్ట్ డీడ్ స్టేజ్ కు రావాలని, అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.సి.పి. మహాపాత్ర, ఏ సి పి లు బాలాజి, మూర్తి, టిపిబిఓ లు, రోడ్డు ఇంచార్జులు, సెక్రటరీలు ఉన్నారు.

## నారపల్లిలో డాక్యుమెంట్ రైటర్ల సమ్మె

### స్లాట్ బుకింగ్ నిర్ణయం గతంలోనే విఫలం

### ఇటువంటి చర్యలు తీసుకోవద్దని హెచ్చరిక

**నారపల్లి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రారంభించాలని చూస్తున్న స్లాట్ బుకింగ్ చిటికెలో రిజిస్ట్రేషన్ అనే విధానాన్ని లనాడుతూ మొట్టమొదట పైలెట్ ప్రాజెక్టుగా 22 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఈ పద్ధతి నిర్వీర్యం అయ్యిందని, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తే వినియోగదారులు పలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అంతే కాకుండా ఉన్నత విధావంతులై కూడా ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధి క్రింద దస్తావేజు లేఖనం చేసుకుంటూ తమతో పాటుగా తమ కార్యాలయాల్లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి జీవనం కొనసాగిస్తున్న కొన్ని వేలమంది దస్తావేజు లేఖరుల బ్రతుకులు రోడ్డున పడే అవకాశం ఉందని తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ అద్వర్యంలో నారపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద విజయవంతంగా బంద్ నిర్వహించడం జరిగింది కేవలం నేడే కాకుండా మంగళ, బుధవారాల్లో కూడా ఇదే కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో స్వచ్ఛందంగా దస్తావేజు లేఖరులు రంగ నరేందర్ గౌడ్, కోరిటాలా శ్రీనివాస్,దేశాగౌని హరికృష్ణ గౌడ్,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఈదిగల్ల బాలకృష్ణ, మధుకర్ రెడ్డి, సురేష్, కంది వినోద్ కుమార్, మొత్కూరి శ్రీహిత్ శర్మ,బాలు, రవి నాయక్, బాస్కర్, కళ్యాణ్, సైదులు, శ్రీకాంత్, ఐ. శ్రీనివాస్, జమలాపురి జగన్, పరుశురామ్,పుష్పావతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి రండి

### కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**మద్దూర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ కేసు పెట్టి జెయిలుకు పంపినప్పుడే సీఎం రేవంత్ రెడ్డి పతనం లగచర్ల నుంచే మొదలైందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు.కొడంగల్ నియోజక వర్గాన్ని క్షేత్ర స్థాయిలో అభివృద్ధిచేస్తే కాంగ్రెసోళ్ళు వచ్చి ఖతం చేసింద్రని ఎద్దేవా చేశారు.కంపెనీల పేరిట ఈ ప్రాంతం కాలుష్యం కాకుండా ఉండాలని లగచర్ల రైతుల భూములకు మద్దతుగా వారి కోసం పోరాటం చేస్తే తనపై అక్రమ కేసులు పెట్టి రెండు నెలలు జెయిలులో పెట్టారని బీదల జోలికి వస్తే వారి కోసం మళ్ళీ జెయిలుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా రాజయ్య



**ధర్మపూరి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా నెరువట్ల రాజయ్య, ఉపాధ్యక్షులుగా నెరువట్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి సంతోష్, కార్యదర్శిగా చిలుముల శ్రీనివాస్, కోశాధికారిగా నెరువట్ల రవి, ఉప కోశాధికారిగా నెరువట్ల దుర్గయ్య, ప్రచార కార్యదర్శిగా నెరువట్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నెరువట్ల రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సామాజిక ఉద్యమకారుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.




**మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా ఐటీ కోర్ సహాయంతో మొబైల్ ను ట్రేస్ చేసుకుని పట్టుకొని బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం బాలనారాయణ చారి,ఎండి నాయబ్ తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు.ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ కాప్స్ రైటర్ సురేష్ సహకారంతో సిఇఐఆర్ లో మొబైల్ వివరాలు పొందుపరుస్తూ దరఖాస్తు చేయగా, ఐటీ కోర్ సహాయంతో ఎస్సై యుగంధర్ రెడ్డి మొబైల్ని ట్రేస్ చేసి పట్టుకొని శుక్రవారం బాధితులకి మొబైల్ ఫోన్ అప్పగించినట్లు తెలిపారు.**

*-పెబ్బేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):*

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** సమ్మర్ యాక్షన్ ప్లాన్ పని లో భాగంగా పీర్జాదిగూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎ ఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉండే ప్రాంతాలు 11 కె వి పర్వతాపూర్ ఫీడర్ నుండి 33/11 కె వి పర్వతాపూర్ సబ్ స్టేషన్ పరిధి లో 11కె వి పర్వతాపూర్ ఫీడర్ సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పీర్జాదిగూడ నుండి పర్వతాపూర్ దగ్గర లోని అరోరా కాలేజీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో మల్లికార్జున నగర్ ఫేస్ 1,పర్వతాపూర్ ఓల్డ్ విలెజ్, ఎస్వీఎస్ అపార్ట్మెంట్స్, శ్రీరామ రామ మానస అపార్ట్మెంట్, మొదలగు ప్రాంతాలలో విద్యుత్ కి అంతరాయం ఉంటుందని, అలాగే 33/11కె వి పర్వతాపూర్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కె వి విష్ణుపురి కాలనీ ఫీడర్ సమయం ఉదయం10 గంటల నుండి 11గంటల వరకు పూర్తిగా విద్యుత్ ఉండని ప్రాంతాలు విష్ణుపురి కాలనీ,లేక్ వ్యూ కాలనీ, భవాని నగర్, పన్నాల ఎంక్లేవ్,శ్రీకృష్ణ నగర్ ఫేస్ 1, 2,వినాయక నగర్, సాయి ఐశ్వర్య కాలనీ రోడ్ నెంబర్ 1, 6,హరిణి మెన్షన్, సత్యనారాయణ పురం అపార్ట్మెంట్స్, రోడ్ నెంబర్ 6 మొదలగు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, అలాగే 11 కె వి సత్యనారాయణ పురం ఫీడర్ సమయం ఉదయం 10 గంటల నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడే ప్రాంతాలు వెంకటరమణాపురం, సత్యనారాయణపురం, సాయి ఐశ్వర్య కాలనీ, పర్వతాపూర్ ఓల్డ్ జిపి ఏరియా, సాయి మహదేవ్ నగర్, ఇంద్ర పాస్తా ఎంక్లేవ్మ,రియు ఆర్కే న్యూస్ మొదలగు ప్రాంతాల్లో విద్యుత్ కి అంతరాయం కలుగుతుందని అలాగే 33/11 కె వి పీర్జాదిగూడ సబ్ స్టేషన్ నుండి 11 కె వి ఉప్పల్ హిల్స్ ఫీడర్ సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి 3:30 గంటల వరకు విద్యుత్ కి అంతరాయం కలుగు ప్రాంతాలు కురుమ నగర్, ఉప్పల్ హిల్స్, బృందావన్ కాలనీ, రాధాకృష్ణ కాలనీ, బాలాజీ టౌన్షిప్, గాయత్రీ నగర్ ఫేస్ 1, 2, లక్ష్మీ నగర్ కాలనీ,ఓల్డ్ ఫిర్జాదిగూడ, చెన్నారెడ్డి కాలనీ, డిడిఆర్ కాలనీ, మహాకాళి వెంచర్, న్యూ సాయి నగర్ పంతులు వెంచర్ పెంటయ్య కాలనీ, కృష్ణ సాయి నగర్ మొదలగు ప్రాంతాలలో విద్యుత్ కి అంతరాయం ఉంటుందని అలాగే 11కె వి సాయి ప్రియ ఫీడర్ సమయం మధ్యాహ్నం 3గంటల నుండి 3:30 గంటల వరకు 33/11 కె వి పర్వతాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కి అంతరాయం కలిగే ప్రాంతాలు సాయి ప్రియ కాలనీ, దివ్యనగర్, సుప్రభాత్ కాలనీ, ఎంబిఆర్ కాలనీ అలాగే 11 కె వి ఆర్ టి సి ఫీడర్ సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి 3:30 గంటల వరకు 33/11 కె వి పీర్జాదిగూడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాలు తాజ్ మహల్ కాలనీ, శ్రీ హరి హర ఎస్టేట్స్, శ్రీరామ నగర్ కాలనీ,ఆర్టీసీ డిపో, ఆర్టీసీ వర్క్ షాప్, న్యూ సాయి నగర్, సాయి నగర్, అన్నపూర్ణ కాలనీ, కెనరా నగర్ మొదలగు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అలాగే 11కె వి చెన్నారెడ్డి తోట ఫీడర్ సమయం సాయంత్రం 4 గంటల నుండి 4:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాలు చెన్నారెడ్డి తోట కాలనీ, రామచందర్ సింగ్ కాలనీ, మానస నగర్, హరిహర సౌఖ్య, మల్లికార్జున నగర్ మొదలగు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని ఏఈ సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



కేరళ రాష్ట్రం కొచ్చిలో ప్రారంభమైన ఆల్ ఇండియా పోలీస్ బ్యాట్మెంటన్ టెన్నిస్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి మధుసూదన్ ఎస్ ఐ సురేష్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ గీతతో పాటు కానిస్టేబుల్ వేణు తులసి తెలంగాణ పోలీస్ జట్టు తరుపున బ్యాడ్మింటన్ క్రీడలో పోటీ పడనున్నారు.

– వరంగల్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):

## నారపల్లిలో డాక్యుమెంట్ రైటర్ల సమ్మె

### స్లాట్ బుకింగ్ నిర్ణయం గతంలోనే విఫలం

### ఇటువంటి చర్యలు తీసుకోవద్దని హెచ్చరిక

**నారపల్లి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రారంభించాలని చూస్తున్న స్లాట్ బుకింగ్ చిటికెలో రిజిస్ట్రేషన్ అనే విధానాన్ని లనాడుతూ మొట్టమొదట పైలెట్ ప్రాజెక్టుగా 22 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఈ పద్ధతి నిర్వీర్యం అయ్యిందని, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తే వినియోగదారులు పలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అంతే కాకుండా ఉన్నత విధావంతులై కూడా ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధి క్రింద దస్తావేజు లేఖనం చేసుకుంటూ తమతో పాటుగా తమ కార్యాలయాల్లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి జీవనం కొనసాగిస్తున్న కొన్ని వేలమంది దస్తావేజు లేఖరుల బ్రతుకులు రోడ్డున పడే అవకాశం ఉందని తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ అద్వర్యంలో నారపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద విజయవంతంగా బంద్ నిర్వహించడం జరిగింది కేవలం నేడే కాకుండా మంగళ, బుధవారాల్లో కూడా ఇదే కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో స్వచ్ఛందంగా దస్తావేజు లేఖరులు రంగ నరేందర్ గౌడ్, కోరిటాలా శ్రీనివాస్,దేశాగౌని హరికృష్ణ గౌడ్,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఈదిగల్ల బాలకృష్ణ, మధుకర్ రెడ్డి, సురేష్, కంది వినోద్ కుమార్, మొత్కూరి శ్రీహిత్ శర్మ,బాలు, రవి నాయక్, బాస్కర్, కళ్యాణ్, సైదులు, శ్రీకాంత్, ఐ. శ్రీనివాస్, జమలా పురి జగన్, పరుశురామ్,పుష్పావతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో... వైద్యం వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

- ఆరోగ్య లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వం నిర్దేశించిన జాతీయ ఆరోగ్య లక్ష్యాలను, ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన జిల్లా పరిధిలోని డాక్టర్లతో, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ఉద్దేశించి అవగాహన కల్పించారు. దీంతో పాటు ఎండాకాలం కొనసాగుతుంది కావున ప్రజలు ఎండల బారిన పడకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మాతా శిశు సంరక్షణ వైద్య సేవలు, చిన్నారులకు ఇచ్చు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, అసంక్రమిత వ్యాధులు, సంక్రమిత వ్యాధులు, కీటకజనిత వ్యాధులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను ఆన్లైన్ పద్ధతిన నమోదు చేయాలని వెల్లడించారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వై. పవిత్ర, తదితర ప్రోగ్రాం అధికారులు, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వమే లేనోళ్లు... సంఘం మారు తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదం




**శేరిలింగంపల్లి, ఏప్రిల్11 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పట్ల అవగాహన లేనోళ్లు,ఏనాడు యూనియన్ ఆఫీస్ మెట్లు ఎక్కనోళ్లు, యూనియన్‌లో సభ్యత్వమే లేనోళ్లు,జిల్లా మహాసభలకు రానోళ్లు నేడు మన టీయూడబ్ల్యూజే యూనియన్ నుండి రాజీనామా చేసి వేరే యూనియన్‌లో చేరుతున్నట్లు ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు ఎండి సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, శేరిలింగంపల్లి అధ్యక్షులు కొండా విజయ్ కుమార్‌లు పేర్కొన్నారు.

## సీసా కల్లుతో...

# వంద సీసాల కల్తీ కల్లు





- తెల్లనిదంతా కల్లు కాదు.. అంతా కల్తీ మయమే
- ఈత చెట్లు తక్కువ కల్తీ కల్లు ఎక్కువ
- ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న ఎక్సైజ్ యంత్రాంగం

**లోకేశ్వరం, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఈత, తాటి చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా కల్తీ కల్లు సరఫరా చేస్తు ప్రజల ఆరోగ్యంతో చెలగాట మడుతున్నారు. నిర్మల్ జిల్లా ముథోల్ నియోజక వర్గలో చెట్లు తక్కువగా ఉన్నా, కల్లు ఎక్కువగా సరఫరా అవుతోది. చెట్ల నుంచి వచ్చే కల్లు తక్కువగా ఉంటే, ఆ కల్లును పదింతలు చేసి దాన్ని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇక్కడి కల్తీ కల్లు వ్యాపారులు. కిక్కెక్కిచే మత్తు పదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యాన్ని కబలిస్తున్నారు. కల్తీ బారిన పడి అనేక కుటుంబాలు 'చితికి' పోతున్నాయి. లేని రోగాలను కొని తెచ్చుకుని ఆర్థికంగా కుదేలవుతున్నాయి. మరికొందరు కాలకూట విషం లాంటి కల్తీ కల్లుకు బానిసై ప్రాణాలు కోల్పోతున్నారు. పొద్దున్నే ఛాయ్ తాగినట్టుగా చాలా మంది కల్లు తాగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ కల్లు విక్రయిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొంతమంది వ్యాపారులు, కార్మికులు, కూలీల కడుపులు కొడుతూ అడ్డంగా సంపాదిస్తున్నారు. వింత మత్తుకు అలవాటు చేసి వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. ఒళ్ళు గుల్ల చేసి ఆసుపత్రుల చుట్టూ తిప్పుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో కేసుల నుంచి తప్పించుకొని దర్జాగా తిరుగుతున్నారు. ఇంత జరుగుతున్నా ఏ నాయకుడు పట్టించుకోడు. అధికారులు తనిఖీలు నిర్వహించరు. కల్తీ కల్లు తాగి పిచ్చి పట్టినట్టుగా ప్రవర్తిస్తూ దాదాపు అనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారు.

**వచ్చేది కొంత తయారయ్యేది కొండంత..**

వ్యాపారులు మత్తు కోసం ఇందులో రకరకాల రసాయనాలు కలుపుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. 10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు, మత్తు కోసం అల్ఫాజోలం, డైజోఫాం, క్లోరో హైడ్ తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలుపుతున్నారు. ఐదు శాతం మేర మాత్రమే స్వచ్ఛమైన కల్లు విక్రయిస్తున్నారు. మిగిలిన 95 శాతం కల్తీనే. అంతేకాకుండా అమ్మోనియం మిశ్రమ రసాయనాలు, సోడాయాష్, కుంకుడుకాయ రసం వాడుతున్నారు. దీనివల్ల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కళ్లు పోవడం, మెదడు సరిగా పని చేయక పోవడం, జ్ఞాపక శక్తి తగ్గిపోవడం, మూత్ర పిండాల వ్యాధులు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు ప్రాంతాలు సైతం పోతున్న ఘటనలు సంభవిస్తున్నాయి. కల్లుగీత కార్మికులకు లైసెన్స్ ఇవ్వాలి. అయితే కొంత మంది పలుకుబడిని ఉపయోగించే లైసెన్స్ తీసుకొని ఇతర వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. ఈత చెట్ల ద్వారా తెచ్చే స్వచ్ఛమైన కల్లును విక్రయించాలి. మద్యం ప్రియులకు అవసరమైన కల్లు లేక పోవడంతో వ్యాపారులు కల్తీకి అలవాటు చేస్తున్నారు. ఓ పంచాయితీకి లైసెన్స్ తీసుకొని నాలుగైదు కల్లుడు దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఆల్ఫాజోలం, క్లోరో హైడ్రేడ్ తదితర వంటి మత్తు పదార్థాలు కలుపుతూ ప్రజలకు కిక్కు పెంచి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరోజు తాగక పోయినా వారు పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తుంటారు. గతంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి.

**మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ..**

ముథోల్ నియోజకవర్గంలో కల్తీకల్లు ఏరులైపారు తోంది. పట్టించుకునే నాథుడే లేకపోవడంతో గుప్పుమంటోంది. విచ్చల విడిగా కల్లు దుకాణాలు పెరిగి పోవడంతో జనం మత్తులో మునిగి తేలుతున్నారు. ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల కల్తీకల్లు ప్రాణాలు తీస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కల్లును కల్తీ చేసి యదేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నా అబ్బే అదేం లేదంటున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు. కల్తీ కల్లు సేవించి ఎంతో మంది అనారోగ్యానికి గురై మరణించిన పట్టించుకోవడం లేదు. మరోవైపు రాజకీయ పలుకుబడితో అధికారులు వారి జోలికి వెళ్లడం లేదు. మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా గ్రామాల్లో కల్తీ కల్లు అమ్మకాలపై నిఘా పెట్టాలని స్థానికులు కోరారు.

## రువు కత్వను కబ్జాదారుల నుండి రక్షించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అనాజ్ పూర్ గ్రామంలో వేముల కత్వ, ఇంద్రమ్మ సాగర్ రెండు చెరువులలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎఫ్‌టిఎల్, బప్పర్ జోన్లలో భారీగా రోడ్లు వేస్తున్నదాన్ని వ్యతిరేకిస్తూ పర్యావరణాన్ని రక్షించాలని చెరువు కత్వను కబ్జా దార్ల నుండి రక్షించాలని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాటిని సందర్శించి ఇరిగేషన్ అధికారులను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను పిలిపించి అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు భూమిని చదును చేస్తూ అందులో విల్లాస్ నిర్మించాలని చూస్తున్నారని ఈ డెవలప్మెంట్ పనులకి ఎటువంటి పర్మిషన్ లేకుండా గుట్టల్ని బ్లాస్టింగ్ చేస్తున్నారని అన్నారు. ఆ గ్రామానికి జీవన ఆధారమైన ఇందిరామసాగర్ పైన ఉన్న వేముల కత్వాను ఇప్పటికే ఒకపక్క ఫిలిం సిటీ యాజమాన్యం ఎఫ్టిఎల్ నుండి భారీ గోడ నిర్మించిందని ఇప్పుడు చదును చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎఫ్ టి ఎల్, బప్పర్ జోన్లో గుట్టలను పగలదీసి చెరువులో పోసి నిబంధనలకు వ్యతిరేకంగా భారీ రోడ్డు వేస్తున్నారని అన్నారు. ఈ వెంచర్ యాజమాన్యం ప్రభుత్వం అండతో విచ్చలవిడిగా కబ్జాలు చేస్తున్నారని అటువైపు ఎవరైనా వస్తే బెదిరిస్తున్నారని అధికారులను సైతం బెదిరిస్తూ ప్రలోభాలకు గురి చేస్తూ ఎటువంటి పర్మిషన్ లేకుండా డెవలప్మెంట్ చేస్తున్నారని అన్నారు. కావున అధికారులు స్పందించి ఎఫ్టిఎల్, బప్పర్ జోన్లో అక్రమంగా రోడ్డు వేస్తున్న వారిపై చర్యలు తీసుకొని వాటిని రక్షించాలని సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ డిమాండ్ చేశారు. లేనిచో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎంతటి పెద్దవారైనా వదిలిపెట్టింది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వర్గాల ముత్యాలు, కావలి జంగయ్య, గుండె శివకుమార్ ,మహేశ్వరం లింగస్వామి, పి శ్రీనివాస్ గ్రామ రైతులు, వెంకటేష్ మహేష్ బాల్రాజ్, ఐలయ్య, ప్రణయ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తూరులో మైనింగ్ మాఫియా

### అధికారుల కనుసన్నల్లో మైనింగ్ మాఫియా

### గ్రామసభ ఆమోదం లేకుండానే ఏజెన్సీ సంపద లూటి

### ఉన్నతాధికారుల స్పందించకపోతే ప్రజా పోరాటం : సిపిఎం



**చింతూరు, ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** చింతూరు మండలంలో మైనింగ్ మాఫియా విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతుందని, ఏజెన్సీలో ఉన్న లక్షల రూపాయలు విలువ చేసే సంపదను కొల్లగొడుతున్నారని, అధికారులకు తెలిసిన అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని తక్షణమే మైనింగ్ మాఫియా పై చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటం నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ తెలిపారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆఫీసులో పల్లపు వెంకట్, సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు లేక ప్రజలందరూ అనేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, మంచినీరు, రోడ్లు, విద్యుత్తు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు వెనుక పడుతున్నాయని అన్నారు. కానీ ఏజెన్సీ లో ఉన్న లక్షల విలువ చేసే సంపదను మాత్రం ఏ రకంగా అయినా దోచుకు వెళ్లాలని ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రభుత్వంలోని పెద్దల అండతో మైనింగ్ మాఫియా విజృంభిస్తుందని తెలిపారు. ఏజెన్సీలో గ్రామసభలు పీసా కమిటీలు ఉన్నప్పటికీ గ్రామ సభల ఆమోదం లేకుండానే గ్రామాల్లో ఉన్న తెల్ల రాయిని తరలిస్తున్నారని అన్నారు. మండలంలో గూడూరు, నర్సింగపేట గ్రామాల్లో తెల్లరాయి తరలింపు జరుగుతుందని తెలిపారు. మైనింగ్ అనుమతులు లేకుండా, గ్రామ సభల తీర్మానాలు లేకుండా తెల్ల రాయి తరలించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని మైనింగ్ మాఫియాను కట్టడి చేయాలని, ఏజెన్సీలో లక్షలు విలువ చేసే సంపదను ఆదివాసి గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించాలని, పెసా గ్రామ సభలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి చూపించాలని, అక్రమ మైనింగ్ పాల్పడుతున్న వారి పైన క్రిమినల్ కేసులు బుక్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో చింత రాంబాబు పాల్గొన్నారు.

## తినే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు ఉండాలి

### చిన్నారులకు అన్నప్రాసన చేసిన సిడిపిఓ అంగన్వాడి టీచర్లు



**మహేశ్వరం, ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** ప్రతిరోజు తినే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు తినాలి ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి శ్రీ అన్నారు. ఐసిడిఎస్ మహేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని శంషాబాద్ సెక్టార్ లో రుద్ర కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టే ప్రతి బిడ్డకు తల్లి గర్భంలో 270 రోజులు మొదటి సంవత్సరం 365 రోజులు రెండో సంవత్సరం 365 రోజులు మొత్తం 1000 రోజులు బిడ్డకు బంగారి రోజులు అన్నారు. అట్టి సమయంలో తల్లి గర్భం నుండే మంచి పౌష్టికాహారము తీసుకు నీ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల నుండి బిడ్డకు అనుబంధం ఆహారం ఇవ్వవలసిందిగా బిడ్డకు అంగన్వాడి బాలామృతం తప్పకుండా ప్రతిరోజు 100 గ్రాముల చొప్పున తినిపించాల్సిందిగా చెప్పారు. ప్రతిరోజు మనం తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాల్సిందిగా ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాల్సిందిగా సూచించారు . ఈ కార్యక్రమంలో మేనేజ్ సెంటర్ ఫర్ జెండర్ స్టడీస్ అండ్ అవుట్ సెక్రటరీ డిడి డాక్టర్ వినీత కుమారి, లక్ష్మీ, కామేశ్వర్ శంషాబాద్ సెక్టార్ సూపర్వైజర్ బిక్షపమ్మ, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీబాయి, అండాలు, జయమ్మ, ప్రసన్న, పల్లవి పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**మేడ్చల్, ఏప్రిల్ 11(నిఘా న్యూస్):** ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చట్టాలను రూపొందిస్తూ నేరస్తుల పట్ల ఉక్కు పాదం మోపుతుంటే మరోవైపు కొంతమంది అడ్డదారులు తొక్కుతూనే ఉన్నారు.తాజాగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ ఎక్స్ రోడ్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్నట్టు పక్కా సమాచారంతో టీవీఎస్ అపాచీ బైక్ పై వెళుతున్న నిందితుడిని ఎక్సైజ్ సీఐ నవనీత ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని,అతని నుంచి 1.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతని వద్దకు గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందనేవిషయంపై దర్యాప్తు ప్రారంభించారు.

## కోట్ల రూపాయల కబ్జా యత్నాన్ని నిరోధించిన అధికారులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఎక్కడ ఖాళీ స్థలం కనిపించిన గద్దల్లా వాలిపోయి కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు పన్నాగం పన్నుతున్నారు. తప్పుడు పట్టాను సృష్టించి ఏకంగా 650 గజాల స్థలానికి ఎసరు పెట్టాలని చూసిన ఓ వ్యక్తి.వివరాల్లోకి వెళితే.. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా సర్వే నంబర్ 7 లో ప్రభుత్వ స్థలం ఉంది.ఇక్కడ కొంత మేర ఖాళీగా ఉన్న 650 గజాల స్థలంపై ఆ వ్యక్తి కనబడింది. ఇంకేముంది ఆ స్థలాన్ని ఎలాగైనా కాజేయాలని పన్నాగం పన్నాడు. ఆ స్థలానికి ఏకంగా దొంగ పట్టాను సృష్టించి అధికారులను బురిడీ కొట్టించేందుకు ప్రయత్నించాడు. కోట్ల రూపాయలు విలువచేసే 650 గజాల స్థలం చుట్టూ ఫ్రీ కాస్ట్ ఏర్పాటు చేశాడు. ఇదంతా గమనించిన స్థానికులు అడ్డుకొని రాజేంద్రనగర్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.. మంది మార్బలంతో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు. ప్రభుత్వ స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన,ఫ్రీ కాస్ట్ ను జెసిబి సహాయంతో తొలగించారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే క్రిమినల్ కేసులను నమోదు చేసి జైలుకు పంపుతామని తాహసిల్దార్ రాములు కబ్జా దారులను హెచ్చరించారు.చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయితే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులను కోరారు.తమ వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## మహనీయుల స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయండి






- ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మారం జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. రక్త నిల్వల అవసరాలను తీర్చడం ద్వారా సామాజిక న్యాయం, సేవా గుణం ఈ కార్యక్రమ లక్ష్యం అని ఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు ప్రకటించారు. ఈ శిబిరం హైదరాబాద్ నాంపల్లిలోని గృహకల్ప కాంప్లెక్స్, టీఎన్‌జీఓస్ యూనియన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు.సమాజంలో అన్నింటికీ మించిన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అందుకు అవసరమైన రక్తాన్ని సేకరించడం ఉద్యోగులు బాధ్యతగా గుర్తించారని టిఆర్ఎంఐఎస్ అధ్యక్షుడు ఎండి.ఫహీముద్దీన్ ఖురేషి ఎమ్మెల్సీ శ్రీ.కోదండరామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎన్‌జె, ఓజిహెచ్, కింగ్ కోఠి, ఐపిఎం తలసేమియా సిక్లే సెల్ సొసైటీ రక్త నిల్వ కేంద్రాలతో కలిసి నిర్వహించారు.

మెగా రక్తదాన శిబిరానికి గెజిటెడ్ అధ్యక్షుడు ఎల్లారి శ్రీనివాస్, సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్స్ ఎం.సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్, సభ్యులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఉమా రెడ్డి, మురళి రాజ్, బోలిగిద్ద శంకర్, టీజీవో సిటీ అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అశోక్, రంగారెడ్డి అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి విజయ్, నిజామాబాద్ అధ్యక్షుడు సుమన్, మహబూబ్‌నగర్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, కార్యదర్శి చంద్ర నాయక్, కరీంనగర్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాగర్‌కర్నూల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్, గోల్కొండ సతీష్, జిల్లా అధ్యక్షుడు ఎస్.విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు కె.ఆర్.రాజ్ కుమార్, జె.బాల్‌రాజ్, ఉమర్ ఖాన్, ఖలీద్ అహ్మద్, వైదిక శాస్త్ర, ముకీమ్ ఖురేషి, సుజాత, గీతా సింగ్, శ్రీధర్ నాయుడు, జహంగీర్ పాషా, ఎండి.వహీద్, సిటీ సభ్యులు కె.శ్రీకాంత్, హరికృష్ణ, మెడికల్ ఫోరమ్సభ్యులు కిరణ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ముజీబ్ సతీమణి సీమా ముజీబ్, సయ్యద్ అసదుద్దీన్, సయ్యద్ జమాల్ జహంగీర్, ఎస్ఆర్‌ఓ అంజాద్ అలీ, స్నేహితులు బషీర్ భాయ్, ఉస్మాన్ అలీ ఉస్మానీ, రామకృష్ణ రెడ్డి, రోహిత్, రిటైర్డ్ ఉద్యోగులు జి.ప్రభాకర్, దేవేందర్, జానకి, మోహన్ పాల్గొన్నారు.

## జాజుల శ్రీనివాస్... గాజుల శ్రీనివాస్‌గా మాట్లాడటం దురదృష్టకరం

- బీసీల గురించి మాట్లాడే అర్హత హక్కు లేదు
- వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** బీసీలకు న్యాయం చేయాలని పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితను విమర్శించే అర్హత బిసి నాయకుడిగా చెప్పుకుంటున్న గాజుల శ్రీనివాస్ కు లేదని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య ఖండించారు. శుక్రవారం ఎమ్మెల్సీ కవితపై బీసీ నాయకుడు గాజుల శ్రీనివాస్ మాట్లాడిన వ్యాఖ్యలపై మారయ్య ఘాటుగా స్పందించారు. జాజుల శ్రీనివాస్ గాజుల శ్రీనివాస్ గా మాట్లాడుతున్నారని, 20 ఏళ్ల ఉద్యమం అని బీసీల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటున్న వారికి కొంచెం సిగ్గుండాలి అని విమర్శించారు. ఇప్పటివరకు బీసీల కోసం ఏమీ జీవోలు తెచ్చారో, ఏమీ సాధించినారో గత సంవత్సర కాలం నుండి బీసీ బిడ్డలను మోసం చేస్తూ పూటగడుపుకుంటూ బీసీ బిడ్డలను వెంటవేసుకొని బీసీల కోసం మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. పెద్ద ఎత్తున బిసి వాణి వినిపిస్తున్న సమయంలో బీసీలకు ఏదైనా మంచి చేయాలని చూడాలి కానీ ఒక పార్టీకి వత్తాసు పలుకుతూ పూట గడుపుకునే తమరు, బీసీల నాయకుడివా లేకపోతే ఏజెంట్ వా అని ప్రశ్నించారు. బీసీల పరువు తీస్తూ బీసీల గురించి మాట్లాడే అర్హత హక్కు లేదని, ఖబర్దార్ గాజుల శ్రీనివాస్ బీసీలు నాయకులు అనగానే తమరు నాయకుడైనట్లు కాదని, బీసీలకు ద్రోహం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎత్తరి మారయ్య హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com